RNI No: APTEL/2018/76747
# నవతరం
తెలుగు దిన పత్రిక
NAVATARAM TELUGU DAILY
ఎడిటర్: శిరిగిరి వరదరాజు
పబ్లిషింగ్ సెంటర్: హైదరాబాద్ | సంపుటి : 11 | సంచిక : 235 | AP/TEL/2018/76747 | ఆదివారం 14-12-2025 | పేజీలు : 04 | వెల : 01 రూ..

## కోల్‌కతాలో మెస్సి ఈవెంట్ రసాభాస..



- గంగూలీ మాట వినకుండానే వెళ్లిపోయిన మెస్సి
- కోల్‌కతాలో మెస్సీ కార్యక్రమం తీవ్ర గందరగోళం
- భద్రతా కారణాలతో మధ్యలోనే వెళ్లిపోయిన మెస్సి
- సౌరవ్ గంగూలీ విజ్ఞప్తిని తిరస్కరించిన మెస్సి బృందం
- ప్రధాన నిర్వాహకుడు శతద్రు దత్తా అరెస్ట్

# ఉప్పల్ ఫుట్‌బాల్ పండగ

- హైదరాబాద్‌లో ఉత్సాహంగా మెస్సి పర్యటన
- ఉప్పల్‌లో వేలాదిగా తరలివచ్చిన అభిమానులు
- కోల్‌కతా ఘటన నేపథ్యంలో అప్రమత్తమైన యంత్రాంగం
- ప్రశాంతంగా ముగిసిన ఎగ్జిబిషన్ మ్యాచ్
- ఈవెంట్‌ను నేరుగా పర్యవేక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి



**ద గోట్ ఇండియా టూర్'లో భాగంగా ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి హైదరాబాద్‌కు రావడం రాష్ట్రవ్యాప్తంగా అభిమానుల్లో ఉత్సాహాన్ని ఉప్పొంగించింది. శనివారం ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన ఎగ్జిబిషన్ మ్యాచ్ ఫుట్‌బాల్ ప్రేమికులకు పండుగలా మారింది. వేల సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు మెస్సి ప్రతి కదలికను ఆసక్తిగా తిలకిస్తూ కేరింతలు కొట్టారు. అదే రోజు ఉదయం కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగిన ఘటనతో అక్కడ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేయడం, మెస్సి ముందుగానే వెళ్లిపోవడం చర్చనీయాంశమవ్వగా, హైదరాబాద్ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఆందోళనలకు తావులేకుండా ఉప్పల్‌లో నిర్వహించిన కార్యక్రమం పూర్తిస్థాయిలో ప్రశాంతంగా ముగియడం విశేషం.**





హైదరాబాద్ : సాయంత్రం వేళ నుంచే ఉప్పల్ స్టేడియం పరిసరాలు అభిమానులతో కిటకిటలాడాయి. చిన్నారుల నుంచి యువత వరకు ‘మెస్సి%ొ% మెస్సి%ొ%’ అంటూ నినాదాలు చేస్తూ స్టేడియాన్ని మార్మోగించారు. మ్యాచ్ ప్రారంభమైన తర్వాత మెస్సి ఇరు జట్లతో కలిసి కొద్దిసేపు ఆటలో పాల్గొని ప్రేక్షకులను అలరించారు. మైదానం అంతా తిరుగుతూ అభిమానులకు అభివాదం చేస్తూ, మధ్యమధ్యలో బంతులను కిక్ చేసి గ్యాలరీల వైపు పంపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి గోల్స్ చేయడంతో స్టేడియం ఒక్కసారిగా హర్షధ్వానాలతో మార్మోగింది. ఫుట్‌బాల్ జెర్సీలు ధరించిన అభిమానులు, భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో ఉప్పల్ ప్రాంతం సందడిగా మారింది. మెస్సిని ప్రత్యక్షంగా చూడాలనే ఉత్సాహంతో వచ్చిన వారిలో యువతులతో పాటు చిన్నారులు పెద్ద సంఖ్యలో కనిపించారు. ఇదే రోజు సాయంత్రం కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మెస్సికి అధికారులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ఆయన ప్రయాణించే మార్గమంతా అభిమానులు వేచి ఉండి మెస్సి దర్శనంతో ఉల్లాసం వ్యక్తం చేశారు. జీ లాంజ్ వద్ద మెస్సి ఫొటోలు, ప్లకార్డులు పట్టుకుని

(మిగతా 2వ పేజీలో)



## నేడే రెండో దశ గ్రామ పంచాయతీ పోరు

- ఉదయం 7 నుంచి ఒంటి గంట వరకు పోలింగ్
- 3,911 సర్పంచ్ పదవులకు 12,782 మంది అభ్యర్థులు బరిలో
- 29,917 వార్డులకు 71,071 మంది అభ్యర్థుల మధ్య పోటీ
- 415 సర్పంచ్, 8,307 వార్డులు ఇప్పటికే ఏకగ్రీవం
- పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన

## తెలంగాణలో పార్టీ పనితీరుపై రాహుల్ సంతృప్తి

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పంచాయతీ ఫలితాలపై పీసీసీ చీఫ్ వివరాలు

- భవిష్యత్తులోనూ ఇదే స్థాయి పనితీరు కొనసాగించాలని సూచన
- శంషాబాద్ నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు నేతలతో కలిసి ప్రయాణం
- సీఎం రేవంత్, మంత్రుల ఘన స్వాగతం
- పార్టీ-ప్రభుత్వ సమన్వయంపై సానుకూల స్పందన



హైదరాబాద్/శంషాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పనితీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన రాహుల్‌కు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, తాజా ఎన్నికల ఫలితాలపై సమగ్రంగా వివరించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం, అలాగే పంచాయతీ ఎన్నికల్లో (మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ అక్రమాలపై ప్రజాతీర్పు: కేటీఆర్

- బీఆర్ఎస్‌కు లభించిన విజయం ప్రజల మద్దతుకు నిదర్శనం
- బలప్రయోగం చేసినా కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తప్పలేదన్న కేటీఆర్
- సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనూ బీఆర్ఎస్ ప్రభావం
- జిల్లాల నుంచి వచ్చిన నూతన సర్పంచ్‌లతో నందినగర్ సందడి



## పాలమూరు తొలిదశ డీపీఆర్‌కు అనుమతి ఇవ్వాలి: ఉత్తమ్‌కుమార్

- మైనర్ ఇరిగేషన్ కోటాలోని 45 టీఎంసీల వినియోగానికి కేంద్ర ఆమోదం కోరుతూ లేఖ
- కృష్ణా ట్రిబ్యునల్-2 తీర్పు వేగవంతం చేయాలని జలశక్తి శాఖకు విజ్ఞప్తి
- ఏపీ పోలవరం-నల్లమల్లసాగర్‌కు అనుమతులు ఇవ్వొద్దని స్పష్టం
- ఏఐబీపీ కింద తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్
- ఆల్మట్టి ఎత్తు పెంపు దిగువ రాష్ట్రాలకు నష్టం: ఉత్తమ్ ఆందోళన

# మెస్సి మానియా











అభిమానులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మధ్యాహ్నం నుంచే ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో మెస్సి పేరు మార్మోగుతూ, యువత భారీ బ్యానర్లు, జెర్సీలతో స్వాగతం పలికింది. సాయంత్రం నాలుగు గంటలకు స్టేడియం ముందు యువ క్రీడాకారులు ర్యాలీ నిర్వహించి 'ద గోట్ మెస్సి' అంటూ నినదించారు. కోల్‌కతా ఘటన నేపథ్యంలో మెస్సి హైదరాబాద్‌కు వస్తాడా? స్టేడియంలో కనిపిస్తాడా? అన్న సందేహాలు అభిమానులను వెంటాడాయి. అయితే శంషాబాద్‌లో విమానం ల్యాండ్ అయిన సమాచారం వెలువడగానే ఉత్కంఠ ఆనందంగా మారింది. రాత్రి 8.52 గంటలకు మెస్సి స్టేడియాన్ని వీడే వరకు ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. ఈ పర్యటనకు ముందు నుంచే సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, కోల్‌కతా ఘటన తర్వాత మరింత అప్రమత్తతతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. విమానాశ్రయం నుంచి వసతి ఏర్పాట్లు, స్టేడియం వరకు అన్ని వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మెస్సి సంచరించిన ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ, క్రీడాకారులు, భద్రతా సిబ్బందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. మంత్రులను వేరే గ్యాలరీలో కూర్చోబెట్టారు. మ్యాచ్ ముగిసే వరకు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా కొనసాగాయి. 56 ఏళ్ల వయసులోనూ జెర్సీ ధరించి యువ ఆటగాళ్లతో పోటీపడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మైదానంలో పరుగులు తీయడం, గోల్స్ సాధించడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ దృశ్యాలకు సంబంధించిన వీడియోలు, చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అయ్యాయి.

# నేడే రెండో దశ గ్రామ పంచాయతీ పోరు

**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్**

**3,911 సర్పంచ్ పదవులకు 12,782 మంది అభ్యర్థులు బరిలో**

**29,917 వార్డులకు 71,071 మంది అభ్యర్థుల మధ్య పోటీ**

**415 సర్పంచ్, 8,307 వార్డులు ఇప్పటికే ఏకగ్రీవం**

**పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన**



హైదరాబాద్: తెలంగాణలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. ఈ విడతలో 3,911 సర్పంచ్ పదవుల కోసం 12,782 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, 29,917 వార్డు సభ్య స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే 415 సర్పంచ్ పదవులు, 8,307 వార్డులు ఏకగ్రీవమైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. రెండో విడతకు సంబంధించి ఐదు చోట్ల సర్పంచ్ స్థానాలతో పాటు 108 వార్డులకు నామినేషన్లు దాఖలు కాకపోవడంతో అక్కడ ఎన్నికలు రద్దయ్యాయి. అలాగే రెండు సర్పంచ్ స్థానాలు, 18 వార్డు ఎన్నికలపై కోర్టు స్టే ఉండటంతో ఆ ప్రాంతాల్లో పోలింగ్ జరగడం లేదు. పోలింగ్ అనంతరం అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏదైనా కారణంతో వాయిదా పడితే మరుసటి రోజు ఆ ఎన్నికను చేపడతారు. పోలింగ్ పూర్తయ్యాక ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ వేసి మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. లెక్కింపు పూర్తయిన వెంటనే విజేతలను అధికారికంగా ప్రకటించనున్నారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రెండో దశ ఎన్నికల్లో ఒక్కో సర్పంచ్ స్థానానికి సగటున ముగ్గురు నుంచి నలుగురు అభ్యర్థులు పోటీ పడుతుండగా, వార్డు సభ్య స్థానాలకు సగటున ఇద్దరు నుంచి ముగ్గురు బరిలో ఉన్నారు. సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులు కేటాయించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా ఇప్పటివరకు రూ.2.02 కోట్ల నగదు, రూ.3.46 కోట్ల విలువైన మద్యం, రూ.2.28 కోట్ల విలువైన డ్రగ్స్ సహా మొత్తం రూ.8.59 కోట్ల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. ఈ మేరకు 3,675 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ముందుజాగ్రత్తగా 33,262 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపింది.

# 'పాలమూరు' తొలి దశ డీపీఆర్‌కు అనుమతి ఇవ్వాలి: ఉత్తమ్‌కుమార్

**మైనర్ ఇరిగేషన్ కోటాలోని 45 టీఎంసీల వినియోగానికి కేంద్ర ఆమోదం కోరుతూ లేఖ**

**కృష్ణా ట్రిబ్యునల్-2 తీర్పు వేగవంతం చేయాలని జలశక్తి శాఖకు విజ్ఞప్తి**

**ఏపీ పోలవరం-నల్లమల్లసాగర్‌కు అనుమతులు ఇవ్వొద్దని స్పష్టం**

**ఏఐబీపీ కింద తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్**

**ఆల్మట్టి ఎత్తు పెంపు దిగువ రాష్ట్రాలకు నష్టం: ఉత్తమ్ ఆందోళన**



హైదరాబాద్/న్యూఢిల్లీ: పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు తొలి దశ కింద మైనర్ ఇరిగేషన్ కోటాలో మిగిలిన 45 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు సమర్పించిన సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)కు వెంటనే అనుమతి ఇవ్వాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జలశక్తి శాఖను కోరారు. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావుకు లేఖ రాశారు. కృష్ణా ట్రిబ్యునల్%-%2 నుంచి అవసరమైన అనుమతులు వచ్చిన తర్వాతే రెండో దశ పనులు చేపడతామని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న అనుమతులను సత్వరమే మంజూరు చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ లేఖను నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా ఢిల్లీలో కాంతారావును కలిసి అందజేశారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌కు సంబంధించి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ)లోని వివిధ డైరెక్టరేట్ల నుంచి ఫాస్ట్‌ట్రాక్ విధానంలో అనుమతులు ఇప్పించాలని ఉత్తమ్ కోరారు. మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు చేసిన 45 టీఎంసీలతో పాటు పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల మళ్లింపుతో లభించిన మరో 45 టీఎంసీలు కలిపి మొత్తం 90 టీఎంసీలను పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయించినట్లు మంత్రి వివరించారు. సీడబ్ల్యూసీ లేవనెత్తిన సందేహాలను మే 6న నాగర్‌కర్నూల్ సీఈ నివృత్తి చేసినప్పటికీ ఇప్పటివరకు అనుమతులు రాకపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు డీపీఆర్‌కు సంబంధించి సీడబ్ల్యూసీలోని ఇరిగేషన్ ప్లానింగ్ డైరెక్టరేట్ నుంచి రావాల్సిన అనుమతులను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఏపీ%-%తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీపై కృష్ణా ట్రిబ్యునల్%-%2 త్వరగా తీర్పు వెలువరించేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని సూచించారు. తీర్పు వస్తే నిర్మాణ దశలో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు వేగంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఏపీ ప్రతిపాదించిన పోలవరం%-%నల్లమల్లసాగర్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని సీడబ్ల్యూసీతో పాటు ఇతర చట్టబద్ధ సంస్థలకు కేంద్రం ఆదేశాలు ఇవ్వాలని ఉత్తమ్ కోరారు. మరోవైపు ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును అడ్డుకోవాలని కేంద్రాన్ని కోరుతూ, డ్యామ్ ఎత్తు పెరిగితే దిగువన ఉన్న తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అక్రమాలపై ప్రజాతీర్పు: కేటీఆర్

ఎన్ని అక్రమాలకు పాల్పడ్డా ప్రజలు వాటిని తిరస్కరించారని, ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు వినియోగించి తమ నిర్ణయాన్ని వెల్లడించారని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తమ పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులు సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన ప్రజాతీర్పేనని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల్లో ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్‌లు శనివారం నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి మర్యాదపూర్వకంగా వచ్చి కలిశారు. నల్లగొండ, రంగారెడ్డి, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల నుంచి వందలాదిగా సర్పంచ్‌లు తరలిరావడంతో నందినగర్ నివాసం సందడిగా మారింది. మరో వారం నుంచి పది రోజుల పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చే నూతన సర్పంచ్‌లను కేటీఆర్ కలుస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా బీఆర్ఎస్ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో సర్పంచ్‌లుగా గెలవడం విశేషమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. సీఎం ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. కొడంగల్‌లో గెలుపొందిన సర్పంచ్‌లు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఇదే రోజు హైదరాబాద్ మాదాపూర్‌లోని రామేశ్వరం కేఫ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కేటీఆర్ లంచ్ చేశారు. స్నేహపూర్వక వాతావరణంలో సాగిన ఈ భేటీలో ఇరువురు నేతలు సమకాలీన రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఇండియా కూటమి కొనసాగుతుందన్న స్పష్టతను అఖిలేశ్ యాదవ్ వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతరం కేటీఆర్, అఖిలేశ్ యాదవ్‌తో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి వెళ్లారు.

# కోల్‌కతాలో మెస్సి ఈవెంట్ రసాభాస..

**గంగూలీ మాట వినకుండానే వెళ్లిపోయిన మెస్సి**

**కోల్‌కతాలో మెస్సీ కార్యక్రమం తీవ్ర గందరగోళం**

**భద్రతా కారణాలతో మధ్యలోనే వెళ్లిపోయిన మెస్సి**

**సౌరవ్ గంగూలీ విజ్ఞప్తిని తిరస్కరించిన మెస్సి బృందం**

**ప్రధాన నిర్వాహకుడు శతద్రు దత్తా అరెస్ట్**

**టికెట్ డబ్బులు వాపస్ ఇస్తానని చెప్పి పోస్ట్ డిలీట్**



ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులకు తీవ్ర నిరాశ ఎదురైంది. కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో శనివారం జరిగిన 'గోట్ టూర్' కార్యక్రమం తీవ్ర గందరగోళానికి, రసాభాసకు దారితీసింది. భద్రతా లోపం తలెత్తే సూచనలు కనిపించడంతో మెస్సి కార్యక్రమం మధ్యలోనే నిష్క్రమించారు. అనంతరం ఈ ఘటనకు బాధ్యుడిగా భావిస్తున్న ప్రధాన నిర్వాహకుడు శతద్రు దత్తాను పోలీసులు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు.అధిక ధరలకు టికెట్లు కొనుగోలు చేసినప్పటికీ, మైదానంలో ఉన్న జనం అడ్డుగా ఉండటంతో తమకు మెస్సి కనిపించడం లేదంటూ ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపటికే గ్యాలరీలో అశాంతి చెలరేగి, స్టేడియంలోకి బాటిళ్లు విసరడం మొదలుపెట్టారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గమనించిన మెస్సి బృందం వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకుంది.ఆ సమయంలో భారత మాజీ క్రికెట్ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, నిర్వాహకుడు శతద్రు దత్తా మరికొంత సేపు ఉండాలని మెస్సిని కోరారు. అయితే, భద్రతాపరమైన అంశాలలో రాజీపడేది లేదని స్పష్టం చేసిన మెస్సి బృందం వారి విజ్ఞప్తిని సున్నితంగా తిరస్కరించింది. తన సహచరులు రోడ్రిగో డి పాల్, లూయిస్ సువారెజ్‌లతో కలిసి మెస్సి అక్కడి నుంచి వెళ్లిపోయారు.అంతకుముందు మెస్సి మైదానంలో గడిపింది కేవలం 20 నిమిషాలే. ఆ సమయంలో కూడా ఆయన చుట్టూ మంత్రులు, వీఐపీలు, సిబ్బంది ఉండటంతో అభిమానులు ఆయన్ను సరిగా చూడలేకపోయారు. ఈ ఘటన తర్వాత, టికెట్ డబ్బులు వాపసు ఇస్తానని శతద్రు దత్తా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి, కాసేపటికే దాన్ని తొలగించారు. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు కోల్‌కతా ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# తెలంగాణలో పార్టీ పనితీరుపై రాహుల్‌గాంధీ సంతృప్తి

పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో గెలుపొందిన అంశాలను పీసీసీ చీఫ్ రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై రాహుల్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా ప్రభుత్వం, పార్టీ కలిసి పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. ఇదే పనితీరు కొనసాగితే రాష్ట్రంలో పార్టీ స్థానం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్‌గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథ్, సచిన్ సావంత్‌తో పాటు పలువురు మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శంషాబాద్ నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు రాహుల్‌తో కలిసి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ ఒకే కారులో ప్రయాణించారు. పార్టీ నేతలు, మంత్రులతో జరిగిన అనౌపచారిక చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల వ్యూహాలపై కూడా స్వల్పంగా చర్చ జరిగినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పార్టీ అధిష్ఠానం సానుకూలంగా ఉందన్న సంకేతంగా రాహుల్ వ్యాఖ్యలను పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# చంద్రబాబు జీవితంలో ఒక్క భూసంస్కరణా లేదు!

18 నెలల పాలనలో పేదల కోసం ఎకరం భూమీ కొనలేదు.. పేదలను కొట్టి పెద్దలకు పంచడమేచంద్రబాబు నైజం!

రెవెన్యూశాఖ సమీక్షకు ఏడాదిన్నర టైం తీసుకున్న సీఎం!.. పేదల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం!

ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు!

శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు!.

1977 తర్వాత రాష్ట్రంలో రైతులకు వైయస్.జగన్ ప్రభుత్వంలోనే మేలు!

2020లో పేదలకు మేలు జరిగేలా వైయస్.జగన్ భూసంస్కరణలు!గ్రామకంఠం, చుక్కల భూములకు పరిష్కారం.!

ప్రజల రెవెన్యూ వివాదాల పరిష్కారానికి శాశ్వత కృషి! అందులో భాగంగానే భూముల సమగ్ర సర్వే!

10 వేల రెవెన్యూ గ్రామాల్లో పూర్తైన సర్వే! 30 లక్షల మందికి పట్టాలు! పంపిణీ చేసిన వైయస్.జగన్!

ఇందుకోసం రూ.12 వేల కోట్లతో భూములు కొనుగోలు! అని వివరముగస్పష్టం చేసిన ధర్మాన ప్రసాదరావు!

భూసర్వేపేఅబద్దాలు చెప్పి ప్రజలతోఓట్లేయించుకున్న టీడీపీ!18 నెలలుగానిల్చిపోయిన భూసర్వేకార్యక్రమం!

ఒక్కపట్టాదారుపాస్ బుక్కూ మంజూరు చేయని చంద్రబాబు!..

వైయస్.జగన్ హాయంలో సచివాలయాలద్వారా ప్రజల చెంతకేసేవలు!

నేడు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలూ నిర్వీర్యం.. ఎమ్మెల్యేల చేతుల్లో ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు



**నవతరం న్యూస్/నవతరం/శ్రీకాకుళం**

"అడ్డూ అదుపూలేనిఅధికార పార్టీ దోపిడీ" ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు!తన రాజకీయ జీవితంలో సీఎం చంద్రబాబు ప్రజలకు, పేదలకు ఉపయోగపడే ఒక్క సంస్కరణ కూడా చేయలేదని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు తేల్చిచెప్పారు. 18 నెలల పాలనలో పేదల కోసం ఒక ఎకరా భూమి కూడా కొనుగోలు చేయలేదు సరికదా. పేదలనుకొట్టి పెద్దలకు పంచడమేనైజంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో మీడియాతో మాట్లాడుతూ. రెవెన్యూశాఖ పై సమీక్ష చేయడానికి ఏడాదిన్నర టైం తీసుకోవడమే సీఎం చంద్రబాబుకు పేదల పట్ల, వారి సంక్షేమం పట్ల తీరుకు నిదర్శమనితేల్చిచెప్పారు. 1977 తర్వాత రాష్ట్రంలో రైతులకు వైయస్.జగన్ ప్రభుత్వంలోనే మేలు జరిగిందన్న ధర్మాన. 2020లో వైయస్.జగన్ తీసుకొచ్చిన భూసంస్కరణల వల్లే పేదలకు మేలు జరిగిందని తేల్చి చెప్పారు

గ్రామకంఠం, చుక్కల భూముల వంటి ప్రజల రెవెన్యూ వివాదాల పరిష్కారానికి శాశ్వత కృషి చేసిన వైయస్.జగన్ సమగ్ర భూసర్వేద్వారా 10 వేల రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేయడం తో పాటు, 30 లక్షల మందికి పట్టాలు పంపిణీ చేశారని స్పష్టం చేశారు. అయితేభూసర్వేపైఅబద్దాలు చెప్పి ప్రజలతో ఓట్లేయించుకున్నటీడీపీ హయాంలో 18 నెలలుగా భూసర్వేకార్యక్రమంనిల్చి పోవడంతో . ఒక్కపట్టా దారుపాస్ బుక్కూమంజూరు చేయలేదని మండిపడ్డారు. వైయస్.జగన్ హాయంలో సచివాలయాలద్వారాప్రజల చెంతకేసేవలు అందిస్తే చంద్రబాబు ప్రభుత్వం నేడు గ్రామ, వార్డుసచివాలయ వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అధికార పార్టీ ఎమ్మెల్యేల కనుసన్నల్లో అడ్డూ అదుపూలేనిదోపిడీకి చిరునామాగా మారాయని ధ్వజమెత్తారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.

**సీఎంకు ఇన్నాళ్లకు గుర్తొచ్చిన రెవెన్యూశాఖ.**

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిన్నర తర్వాతైనారెవెన్యూశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించడం సంతోషం. సాధారణంగా జరిగే కార్యక్రమమే అయినా. దీన్ని చేయడానికైనా సీఎంకు సంవత్సర మున్నర కాలం పట్టింది. అయితే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ శాఖనుసమూలంగా సంస్కరించాలంటున్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర చూస్తే 1947లో దేశానికి స్వాతంత్ర్యం వస్తే1952లో ఎన్నికలు జరిగి ప్రజలచేత ఎన్నుకున్న ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆనాడు దేశంలోనూ, రాష్ట్రంలోనూ వ్యవసాయ భూములు కొద్దిమంది ఎస్టేట్ దారులు, జమీందారులు, ఈనామ్దార్లుదగ్గరమాత్రమే భూమి ఉండేది. సామాన్య రైతులు దగ్గర భూములు లేని పరిస్థితి. ఆ నాడు వచ్చిన ప్రజాప్రభుత్వాలుజమిందారీ వ్యవస్థలను,ఈనామ్లను, ఎస్టేట్లనురద్దు చేశారు. ఉన్న భూమిని ప్రజలకు ఇవ్వాలన్న ఆలోచనతో పంపిణీ చేసే కార్యక్రమం చేశారుఆనాటికీ ఈనాటికీ సమాజంలో భూమి ఉన్నవారికి హోదా ఉంది. ఈ నేపథ్యంలో 52-54 వరకు భూమి పంపిణీ చేసి . వారి హోదాను పెంచడానికి ప్రయత్నిస్తుంటే వాళ్లు భూములను అమ్ముకోవడం పరిపాటిగా మారింది. ఇంత చైతన్యం ఆనాడు లేదు. దీంతో పెద్దలు మరలా 1954లో చట్ట సవరణ చేసి .ప్రభుత్వం ఇచ్చిన భూమిని, ఆ భూమి పొందిన వ్యక్తి అమ్ముకోవడానికిలేకుండా మార్పు చేశారు. పేదరికం, నిరక్షరాస్యపెత్తందార్ల ప్రభావం వల్ల భూమి అమ్ముకుంటున్నారు దాన్ని నిలువరించడానికేఈ నిబంధన పెట్టారు. అయినా ప్రభుత్వాలు ఎంత భూమి ఇచ్చినా వారి చేతుల్లోంచి ఇతరుల చేతుల్లోకి మారి పోతుంటే దాన్ని నిలువరించడానికి 1977లో అప్పటి శాసనసభ పీఓటి(ప్రొహిబిషన్ఆఫ్ ట్రాన్స్ ఫర్) యాక్ట్ ను తీసుకొచ్చింది. పీఓటియాక్ట్ సెక్షన్ 1 ప్రకారం ఈ భూముల ఎలాంటి క్రయ, విక్రయాలు చెల్లవని చెప్పింది. అంతేకాకుండా ప్రభుత్వం కేటాయించిన భూమిని ఎవరైనా బలవంతంగా తీసుకుంటే ప్రభుత్వం దాన్ని తీసుకుని మరలా లబ్దిదారుడికిపట్టా ఇచ్చే విధంగా రూపొందించారు. ఈ చట్టాలన్నింటినీకాంగ్రెస్ ప్రభుత్వాలే తీసుకొచ్చాయి. భూమిలేని నిరుపేదలకు కూడా భూములు కేటాయించి సమాజంలో తారతమ్యాలుతగ్గించడనికే అప్పటి ప్రభుత్వాలు ఈ నిర్ణయాలు చేశాయి. 1983 తర్వాత ప్రభుత్వాలు మారాయి. 1977 తర్వాత వైయస్.జగన్ హయాంలోనే భూసంస్కరణలు! వైయస్.జగన్ 2019లో అధికారంలోకి వచ్చేవరకు కూడా పేదల భూములకు సంబంధించిన సంస్కరణలు ఎవరూ తీసుకురాలేదు. పైగా భూములకు సంబంధించిన ఇతర సమస్యలు పరిష్కారం కాకుండా కోకొల్లలుగా మిగిలిపోయాయి. ఎవరి భూమి ఏదో గుర్తించలేని పరిస్థితి, ఆ వివాదం కోర్టుల్లో నడు స్తుండడం మరోవైపు ధనవంతుడికిమాత్రమే న్యాయం లభించే పద్దతులు నెల కున్నాయి. ఈనేఫథ్యంలో కోర్టుల్లో దశాబ్దాలుగా పరిష్కారం కోసం పెట్టుబడి పెట్టలేక, పోరాడే శక్తిలేకతమ భూముల్ని కారుచౌకగా అమ్ముకునే పరిస్థితి నెలకొంది. అనేక భూములు ఎవరివో తెలియని పరిస్థితి వచ్చింది.

**చుక్కల భూమలుకూడా అలాంటివే.**

ఈ దేశంలో బ్రిటీష్ వారు భూసర్వేనిర్వహించినప్పుడు భూమి కలిగిన రైతు సర్వే సమయంలో లేకపోవడం, అవగాహన లేకపోవడం వంటి సమస్యలతో ఆ భూమి సర్వే నెంబర్లలోచుక్కలు పెట్టి వదిలేశారు. అప్పటి నుంచి మరలా సర్వే జరగలేదు. ఆ చుక్కల భూములపై ఎవరికీ హక్కులు ఇవ్వలేదు. ఆ ఆస్తి మీద బ్యాంకులురుణాలు ఇవ్వలేదు. అలాంటివేలంకల్లో ఉన్న భూములు. ఖాతాల్లో అనాధీనంఅనిరాసి వదిలిపెట్టిన అనాధీన భూములు. అవే రైతులు దశాబ్దాలుగా పండించు కుంటున్నా ఆ భూముల మీద హక్కులు ఉండవు, పట్టాలు ఇవ్వరు. గతంలో వచ్చిన ఏ ప్రభుత్వాలు ఈ పేదలకు సంబంధించిన నిర్ణయాలు, పేదల పక్షాన రెవెన్యూ సంస్కరణలు చేపట్టలేదు. మరలా 2019లో ఏర్పడిన వైయస్.జగన్ ప్రభుత్వంలో మరలా రెవెన్యూ సంస్కరణలకు శ్రీకారంచు ట్టాం. 2019 నుంచి 12 సంవత్సరాల ముందు వరకు ఆ భూములపై ఉన్న రైతులకు పట్టాలిచ్చేకార్యక్రమంచేశాం ఇది ఓ గొప్ప నిర్ణయం. వంద సంవత్సరాల్లో పరిష్కరించలేని సమస్యను వైయస్.జగన్ ప్రభుత్వం తీర్చింది. దీనివల్ల ఆయా భూములను రైతులు బ్యాంకుల్లోకుదవపెట్టి రుణాలు తీసుకుని, పెట్టుబడి పెట్టుకోవడానికిఅవకాశం వచ్చింది. తద్వారా మార్కెట్ లోకి మరలా పెట్టుబడికి అవకాశం, కొంతమందికి ఉపాధి కలిగింది. దీనిపై ప్రస్తుతమున్న చంద్రబాబు ప్రభుత్వాని కున్నఅభ్యంతరం ఏమిటి!

1952లో అప్పటి ప్రభుత్వాలు భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయడం తో పాటు, దాన్ని అమ్ముకునే హక్కు కూడా కల్పించింది. కానీ సమాజంలో ఉన్న అజ్ఞానం, పేదరికం కారణంగా అప్పటి రైతులు ఆ భూములను నిరుపేదలు నిలుపుకునే పరిస్థితి లేకపోవడంతో, ప్రభుత్వం ఇచ్చిన భూమిని అమ్ముకోవడానికి వీల్లేదని చెప్పారు. అందుకోసమేపీఓటీ తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆలోచన మాత్రం భూమి కేటాయించిన రైతు హోదా పెంచడమే లక్ష్యం. 1952 తర్వాత 2019లో ఏర్పడిన వైయస్.జగన్ ప్రభుత్వంలో మరలా భూపంపిణీ చేపట్టడం జరిగింది. అంతే కాకుండా ఆ భూమి పిల్లల చదువులు వంటి వారి ఇతర అవసరాలు తీర్చుకునేందుకు అమ్ముకునే అవకాశం ఇవ్వాలని కోరితే వైయస్.జగన్ ప్రభుత్వంలో దానికోసం పెద్ద ఎత్తున కసరత్తు చేశాం. అన్ని రాష్ట్రాల్లో ఇలా ఇచ్చిన భూములనుక్రయవిక్రయాలకు జరపడానికి అవకాశం ఇచ్చిన సందర్భంలో మన రాష్ట్రంలో కూడా దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ మంత్రిగా ఆ చట్టసవరణనేనే చేశాను. దీని కోసం ఏర్పాటైన కమిటీ నివేదిక ను కేబినెట్ ఆమోదిస్తే. వైయస్.జగన్ ప్రభుత్వంలో వాటిని అమలు చేశాం.!.

అందులో ఏం తప్పు ఉంది? ఏడాదిన్నరగా దాన్ని నిలిపివేశారు. అంటే ఈ రాష్ట్రంలో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం, ఈనాడు వైయస్.జగన్ ప్రభుత్వం తప్ప పేదలకు ఉపయోగపడే విధంగా రెవెన్యూ సంస్కరణలు, వారికి ఉపయోగపడే ఏ చట్టాన్ని అయినా మీ ప్రభుత్వం తేగ గిందా? రెవెన్యూ మంత్రిగా పనిచేశారు, నాలుగుసార్లు ముఖ్యమంత్రి అని చెప్పుకునే మీరు మీ హయాంలో పేదలకు అనుకూలంగా ఒక్క నిర్ణయమైనాచేయగలిగారా?.

ప్రధానంగా సర్వే గురించి మాట్లాడుకోవావల్సివస్తే ఆనాడు రోడ్లు, ఇంత వ్యవస్థ లేకపోయినా బ్రిటీషర్లుచాలా సమర్ధవంతంగా భూములు సర్వే చేశారు. వందే ళ్లయినా నేటికీ మనం సర్వే చేయలేక పోయాం. మరలా వైయస్.జగన్ హయాంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతోభూసర్వే ప్రారంభించారు. సుమారు 10వేలరెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తైంది. ఒకటి అరా లోపాలు తప్ప. సమర్ధవంతంగా సర్వే చేశారు. ఆ తప్పులను కూడా సరిదిద్దుకునే అవకాశం ఉంది. ఏడాదిన్నరగా మీరు ఎందుకు సర్వే చేయలేకపోయారు.

పేదల భూములను లాక్కోవడమేచంద్రబాబు పాలసీ. ఈ ఏడాది కాలంగా మీరు ఇతరుల దగ్గర ఉన్న భూములను లాక్కుని ధనవంతులకు అప్పగించారు. భూమి అంతా మీ చేతుల్లో పెట్టుకుని, మార్కెట్ వాల్యూ పున రుద్ధరించమని చెబుతున్నారు. ప్రజల భూములను లాక్కుని, మీ దగ్గరకు తెచ్చుకున్న తర్వాత మార్కెట్ వాల్యూ పెంచడం ద్వారా ఎవరికి మేలు చేయాలనుకుంటున్నారు? ఎవరి మేలు కోసం ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు? సాధారణ రైతులకు, పేదలకు మేలు జరిగే నిర్ణయాలు మీరు ఒక్కటైనా చేశారా? 1977 తర్వాత మరలా 2020 వరకు వైయస్.జగన్ హయాంలో తప్ప రైతులకు మేలు జరిగే రెవెన్యూ సంస్కరణలు ఎవరైనా చేశారా? వాటన్నింటినీ వక్రీకరించి మీరు ఎన్నికల్లో ఓట్లు సంపాదించవచ్చు, కానీ మీ గుండెల మీద చేయి వేసుకుని సమాధానం చెప్పండి? ప్రజల కోసం మీరు తెచ్చిన సంస్కరణ ఒక్కటైనా ఉందా? మీరు ఏ వేదిక మీదకు రమ్మన్నా, చర్చకు నేను సిద్దంగా ఉన్నాను. వైయస్.జగన్ ప్రభుత్వం వచ్చేంత వరకు వ్యవసాయభూమినుంచి వ్యవసాయేతర భూమి కింద మార్పు చేస్తేదానికి సంబంధించి రికార్డులులేని అయోమయపరిస్థితిఉండేది. గ్రామ కంఠాలకుసంబంధించిన రికార్డులు లేకపోతే దానికి కూడా ఓ సౌకర్యం కల్పించాం. భూమి హోదాదారుఇతనే సర్టిఫికేట్ ఇచ్చి. బ్యాంకులకు వెళ్లి తనఖా పెట్టుకునే సౌకర్యం కల్పించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ యాక్ట్ లో ఉన్న 22 ఏ నోటిఫికేషన్ పెట్టి గందరగోళం సృష్టించారు. చాలా వారకువాటిని ఇవ్వడానికి మేం ప్రయత్నం చేస్తే మీరు కేసులు పెట్టి అధికారులను బెదిరించి ఇవ్వడం వల్ల లిఏఒక్క అధికారి 22ఏలినుంచి ప్రాసెస్ చేసి ఇవ్వడానికి భయపడి, ఆగిపోయారు. ప్రతి జిల్లాలో మేము ఎంత మానిటరింగ్ చేసినా చేయలేని పరిస్థితి క్రియేట్ చేశారు. 22 ఏ లో పెట్టడం అంటే అది పూర్తిగా ప్రభుత్వ భూమి, దానిలో ఏ కార్యక్రమం జరగకుండా అలా ఎన్ని సంవత్సరాలు ఉంచుతారు. ఈ ఏడాదిన్నరలోమీరు చేసిన ప్రయత్నం లేదు. మీరు ఎంపిక చేసుకున్న రైతులకు రకరకాల చేతులు మారుతున్న తర్వాత చేశారు. మీరు కొత్తగా ఏం చేయలేదు, మేం తెచ్చిన సంస్కరణలను వేటినీ అమలుచేయడం లేదు. మీ మూడోవంతు ప్రభుత్వ కాలం పూ రైనా. సంస్కరణలు చేసిందేమీ లేదు. భూములు విలువ పెంచడం తప్ప మరేం లేదు. సర్వే కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఏదైనా లోపాలుంటే చూపించండి. ఏదో క సాగు చూపించి. మీకున్న మీడియా సాధనాలు ద్వారా ప్రజలను భయకంపితులను చేసి ఎన్నికల్లో ప్రయోజనం పొందడం మినహా మీరు చేసిందేమీ లేదు. అధికార పార్టీ ఎమ్మెల్యేల చేతుల్లో ఎమ్మార్వో, రిజిస్ట్రార్ కార్యాలయాలు. భూమికి సంబంధించి మీరు అనుసరిస్తున్న విధానాలు చాలా తప్పుగా నడుస్తున్నాయి. ఎమ్మార్వో కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలన్నీ ఎమ్మెల్యేల చేతుల్లోకి వెళ్లిపోయాయి. మీరు అనుసరిస్తున్న విధానాలు చాలా తప్పు. ఎమ్మెల్యే పర్మిషన్ లేనిదే అధికారులను బెదిరించే పరిస్థితికి మీ ప్రభుత్వం దిగజారింది. వ్యవస్థలు వ్యక్తుల చేతుల్లోకి పరిపాలన దిగజారిపోయింది. ఏ కార్యాలయానికి వెళ్లినా మీ ఎమ్మెల్యేకు చెప్పారా? లేదా? ఆక్కడ డబ్బులిచ్చుకునిరాఅన్న పరిస్థితికి వ్యవస్థలుదిగ జారిపోయాయి. ఇటీవల నిర్వహినంచిన సర్వేలో 80 శాతం మంది ఎమ్మెల్యేలు రెడ్ జోన్ లోకి వెళ్లిపోయారు. మీరు ప్రజలను తక్కువగా అంచనా వేస్తున్నారు. ఇదేనా మీ పరిపాలన? నాలుగోసారి సీఎం అని చెప్పుకుంటున్న మీరు ఒక ఎకరంభూమైనా సేకరించి పేదలకుఇవ్వగలిగారా? వైయస్.జగన్ హాయంలో 30 లక్షల మందికి అవసరమైన భూమిని కొనుగోలు చేసి పట్టాలిచ్చేకార్యక్రమంచేశారు. ఆపట్టాల్లోఏవి అమ్ముకుందామన్నఆలోచన మీ కార్యకర్తల్లో ఉంది. ఎవరి పట్టాలు రద్దు చేద్దామా, ఎవరికిద్దామాఅన్న ఆలోచనలో ఉన్నారు. ఇది నిరోధించే పరిస్థితి లేదు. రూ.12 వేల కోట్లు పెట్టి భూమి కొని, 30 లక్షల మందికి ఇళ్ల పట్టా లిస్తే మీరు ఏడాదిన్నర కాలంలో ఒక ఎకరం భూమి కొన్నారా? మీరు ఏం సంస్కరణలు చేశారు? జిల్లా లన్నీ నిర్వీర్యమై పోయాయి. ఎక్కడైనా రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టారా? శ్రీకాకుళం జిల్లాలోనే చూస్తే. వంశధార చేయ గలిగారా? ఒక బ్రిడ్జి అయినా పూర్తి చేయ గలిగారా? ప్రజలు మీకు 50 ఏళ్లు అధికారం ఇచ్చారా? అప్పుడే ఏడాదిన్నర కాలం పూర్తైంది. మీ ఇంట్రస్టులు మీకు ఉన్నాయి. రూ.2.65 లక్షల కోట్లు అప్పు చేశారు. ప్రతి ఏటా రూ.2లక్షలకోట్లు బడ్జెట్ ప్రొవిజన్ ఉంది. అంటే రెండేళ్లలో రూ.4 లక్షల కోట్లు మీరు అప్పు చేసిన రూ.2.65 లక్షల కోట్లు అప్పు కలిసి మొత్తం రూ. 6.65 లక్షల కోట్లలో మా శ్రీకాకుళం జిల్లాలో మీరు చేసిన కేపిటల్ఇన్వెస్ట్ మెంట్ కనీసం రూ.500 కోట్లు చూపించ గలరా? ఆముదాలవలస రోడ్డు ఆగిపోయిందని అన్ని విమర్శలు చేశారు, రూ.40 కోట్ల ఇవ్వలేకపోయారు. అన్ని వార్తలు రాశారు, పేమెంట్ ఇవ్వలేకపోయారు. గారబ్రిడ్జి పూర్తి కాలేదు. కలెక్టరేట్ పూర్తి కాలేదు. ఒక్క నిర్మాణం ప్రారంభించి పూర్తి చేయ గలిగారా? శ్రీకాకుళం జిల్లాను ఒక ఉదాహరణ కోసమే చెప్పాను. మీకు మాయమాటలు చెప్పడం మినహా, సంస్కరణలు చేయడం మీకుచేతగాదు. సర్వే వల్ల గ్రామాల్లో వివాదాలతో చితికి పోతున్న అనేక కుటుంబాలకు మేలు జరుగుతుంది. 5 సెంమీకంటే తేడా లేని విధంగా సర్వే చేశాం. దాన్ని నిలిపివేశారు. వైయస్.జగన్ ఉండి ఉంటే ఆ సర్వే పూర్తిఅయ్యుండేది. సర్వే రాళ్ల మీద వైయస్.జగన్ బొమ్మ పెడితే. ఈభూమి వైయస్.జగన్ తీసు కుంటాడని తప్పుడు ప్రచారం చేశారు. భారత రాజ్యాంగంలో ఆ అవకాశం ఉందా? ఒకరి భూమి ఇంకొకరు తీసుకునే అవకాశం ఉందా? ప్రభుత్వాధినేత కాదు, రాష్ట్ర పతి కూడా తీసుకునే అవకాశం లేదు.

**తప్పుడు ప్రచారంతో ప్రజలను మోసం చేసిన టీడీపీ.**

కానీ 40 ఏళ్ల రాజకీయ పార్టీ అబద్దాలుచెప్పి ప్రజలతో ఓట్లే యించుకున్నారు. ఆ రోజు మేం చెప్పేపరిస్థితి లేదు. నేడుప్రజలకుఅన్నీ అర్థం అవుతున్నాయి. సమాజ హితం కోసమే వైయస్.జగన్ ఈసంస్కరణలన్నీ తీసుకొస్తే. మీరు మాత్రం మీ అధికారుల ముందు అంతా నాశనం అయిందని, మేం గొప్పగా చేశామని అబద్దాలుచెబితే. అనుభవించిన రైతులకు వాస్తవాలు తెలీదా? మాజీ రెవెన్యూ మంత్రిగా మిమ్మల్ని సూటిగా అడుగుతున్నాను. పట్టా దారుపాస్ పుస్తకం నిలిపివేసిన తర్వాత. ఈ18 నెలల కాలంలో ఒక్క పాస్ బుక్ అయినా ఇవ్వ గలిగారా? ఒక్క సంస్కరణ అయినా తెచ్చామని చెప్పగలరా? పేదల భూముల్ని పెద్ద వాళ్లకి ఇచ్చే కార్యక్రమంలో నిమగ్నులవ్వడంతప్ప, పేదలకు, సామాన్య రైతులకు మీరేం మేలు చేయలేదు. అది మీకుసంతోషాన్నివ్వవచ్చు. గ్రామ పంచాయితీలు, గ్రామస్థాయిపరిపాలనను పూర్తిగా నిర్వీర్యం చేశారు. గతంలో మీరు ఊరు వద్దకు పాలన, పాదాల వద్దకు పాలన అని చాలా చెప్పారు. కానీ ఎవరేం చెప్పినా, వైయస్.జగన్ మాత్రమే నిజమైన పరిపాలననుప్రజల వద్దకుతేగలిగాడు. ఒక నిర్దిష్ట జనాభాకు గ్రామ సచివాలయం నిర్మించి, కొత్తగా సిబ్బందిని నిష్పాక్షికంగా నియమించి ప్రజల వద్దకే పరిపాలన తీసుకెళ్లాడు. ఇవాళ ఆ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్య మైంది. ఎవరేం చేస్తున్నారో తెలియడం లేదు. వాళ్ల చేత తప్పుడు పనులు చేయించే ప్రయత్నం చేస్తుంటే అందరూ సెలవు పెట్టి వెళ్లిపోతున్నారు. గతంలో గ్రామంలో వీధి లైటు వెలిగించడానికి లైన్ మెన్ లేని పరిస్థితి నుంచి ప్రతి గ్రామానికి ఒక జూనియర్ లైన్ మెన్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వ్యవసాయ అధికారి, వెటర్నరీ అసిస్టెంట్ ను ఇచ్చారు. ఇది నిజమైన గ్రామ పరిపాలన. మీరు మాత్రం ధనవంతుల సేవ చేస్తున్నారు. మీఆగడాలు అడ్డూఅదుపులేకుండా సాగుతున్నాయి. ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. ప్రజలకు ఇవన్నీ కనిపిస్తున్నాయి. ఒకొక్కరు తమ నియోజకవర్గాన్ని రాజ్యాంగాభావించి నాశనం చేశారు. అందరూ రెడ్ జోన్ లోనే ఉన్నారు. ఏ క్షణాన ఎన్నిక జరిగినా మిమ్మల్ని ప్రజలకు తిరస్కరించడం ఖాయం. దివంగత నేత వైయస్సార్ హయాంలో ఏడు విడతలుగా 7 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశాం. నీ హయాంలో ఒక్కటైనా ఇలాంటి పనిచేశావాఅని సీఎం చంద్రబాబును నిలదీశారు. వైయస్సార్సీపీప్రభుత్వ హయాంలో పేదలకు అనుకూలంగా నిర్ణయాలు జరిగితే. కూటమి పాలలో పేదల భూములకు ఆంక్షలు పెట్టి పెద్దలకుదోచిపెట్టడం, లాక్కోవడమేతప్ప మరో కార్యక్రమం లేదని ధర్మాన ప్రసాదరావు తేల్చి చెప్పారు.

# 15న కోటి సంతకాలు ప్రతులు రాష్ట్ర కార్యాలయంనకు తరలింపు

## భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త చిన్న శ్రీను, మరియు తన కుమార్తె సిరమ్మ!



భీమిలి నియోజవర్గం ఈరోజు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాలు మేరకు భీమిలి నియోజకవర్గం ఆనందపురం పార్టీ ఆఫీస్ లో భీమిలి నియోజకవర్గం మండలం వైఎస్ఆర్సీపీ నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించిన గౌరవ విజయనగరం వైఎస్ఆర్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను, తన కుమార్తె సిరమ్మ నవతరం: విజయనగరం:/ విశాఖపట్నం: ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో కోటి సంతకాల ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు భీమిలి నియోజవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా ఈ నెల 15వ తేదీన అనగా సోమవారం ఉదయం 10 గంటలకు జీఎంసీ గాంధీ విగ్రహం నుంచి భారీ బైక్ ర్యాలీని నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.ప్రభుత్వ వైద్య కళాశాలలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని, ప్రైవేటుపరమైతే పేద మరియు మధ్యతరగతి ప్రజలు వైద్య సేవలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయ్ కుమార్ , ఎంపీపీలు జడ్పిటిసిలు వార్డు కార్పొరేటర్లు ఎంపీటీసీలు పలురు నాయకులు వైస్ ఎంపీపీలు, సర్పంచులు , వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...





## కాకినాడలో సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశం

నవతరం, కాకినాడ: కాకినాడ నగరంలో స్థానిక రామారావు పేటలో గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న వర్ణిక ఫంక్షన్ హాల్ నందు సిపిఐ వారి అధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీని మద్దతు తెలపాల్సిందిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు మద్దతును తెలపాల్సిందిగా ఆహ్వానించడమైనది. దీంతో ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన నిరంకుశ ధోరణి వైద్య వృత్తిని చిన్న భిన్నం చేస్తుందన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటీ కరణం చేయడం వల్ల కార్పొరేట్ వ్యక్తులకు కాసుల వర్షం కురిపిస్తుందే తప్ప పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వము జారీ చేసిన ఈ జీవోను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్య కళాశాలల ప్రైవేటికరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు, కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యులు వంగా గీత విశ్వనాథ్, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న వైసిపి నాయకులు, సిపిఐ నాయకులు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు తాళ్లూరి రాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అటకెక్కిన టీజీఐఐసీ ఆన్‌లైన్

హైదరాబాద్, డిసెంబర్ 13 : పరిశ్రమలకు భూ కేటాయింపులకు ఉద్దేశించిన గత కేసీఆర్ ప్రభుత్వం రూపొందించిన టీజీఐఐసీ విభాగం కార్యకలాపాలులేక పూర్తిగా పడకేసింది. గత నెల రోజులుగా అధికారులు గ్లోబల్ సమ్మిట్ పేరుతో కార్యాలయాలకు రాకపోవడంతో భూములు కేటాయించాలని కోరుతూ వచ్చే దరఖాస్తుల పరిశీలన కూడా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఆన్‌లైన్ విధానం అటకెక్కింది. పరిశ్రమల స్థాపనకు భూముల కేటాయింపు, అనుమతులకు సంబంధించి బీఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్ ఐపాస్ పేరుతో సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. ఆన్‌లైన్ ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి వారం-వారం దరఖాస్తుదారులను ఇంటరూలకు పిలిచేవారు. యూనిట్‌కు సంబంధించి సంతృప్తికరమైన పత్రాలు అన్నీ ఉంటే వారికి భూ కేటాయింపులతోపాటు అన్ని అనుమతులూ వెంటనే మంజూరు చేసేవారు. ఈ ప్రక్రియంతా పక్షంరోజుల్లో ముగిసేది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చినప్పటినుంచి ఈ విధానం పూర్తిగా నిలిచిపోయింది. తాము దరఖాస్తు చేస్తుంటే.. పత్రాలు అప్‌లోడ్ కావడంలేదని, టెక్నికల్ ఎర్రర్ అని వస్తున్నదని వారు వాపోతున్నారు. ఎలాగూ దరఖాస్తుల పరిశీలన, భూముల కేటాయింపును ప్రభుత్వం నిలిపివేసినందున దరఖాస్తులను నియంత్రించేందుకు టీజీఐఐసీ కావాలనే టెక్నికల్ సమస్యలు సృష్టించి ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## శీతాకాలంలో డి-విటమిన్ లెవెల్స్ పెంచే 3 ఫుడ్ సీక్రెట్స్! ఎండతో పనేలేదు

ఆరోగ్యానికి అత్యంత అవసరమైన పోషకాల్లో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఎముకల బలానికే కాకుండా, కాల్షియం, ఫాస్పరస్‌లను శరీరం గ్రహించేలా చేసి, రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. విటమిన్-డి మన మానసిక స్థితిని, శక్తి స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా దొరుకుతున్నందున, కేవలం ఎండపైనే ఆధారపడకుండా, విటమిన్-డి స్థాయిలను పెంచుకునేందుకు ఆహార మార్గాలు తప్పనిసరి. విటమిన్-డి లోపం చాలా నెమ్మదిగా మొదలవుతుంది. అందుకే అలసట, బలహీనమైన ఎముకలు వంటి లక్షణాలు త్వరగా కనిపించవు. వృద్ధులు, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేవారు, ఎక్కువగా ఇళ్లలోనే గడిపేవారు, నలుపు రంగు చర్మం ఉన్నవారు, పూర్తిగా శాకాహారం తీసుకునేవారు ఈ లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లోపం రాకుండా చూసుకోవాలంటే, నిత్యం కొన్ని ఆహార మార్పులు చేసుకోవడం ఉత్తమం.కొవ్వు చేపలు, పుట్టగొడుగులే కీలకంసూర్యరశ్మి సరిగా లేనప్పుడు ఆహారమే ప్రధాన ఆధారం. సాల్మన్, ట్యూనా, మాకరెల్ వంటి కొవ్వు అధికంగా ఉన్న చేపల్లో విటమిన్-డి పుష్కలంగా లభిస్తుంది. ఈ చేపలను వారానికి కనీసం ఒకటి రెండు సార్లు తీసుకుంటే, శరీరానికి కావాల్సిన విటమిన్-డి మోతాదు సులువుగా అందుతుంది. అంతేకాదు, వీటిలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు, గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శాకాహారులకు అత్యుత్తమ మార్గం పుట్టగొడుగులు (మష్రూమ్స్). కొన్ని రకాల పుట్టగొడుగులు కిరణాలకు గురైనప్పుడు విటమిన్-డి2ను ఉత్పత్తి చేస్తాయి. అలాగే, గుడ్డు పచ్చసొనలోనూ కొంతమేర విటమిన్-డి నిల్వ ఉంటుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు.

# కార్లపై డిస్కౌంట్లే.. డిస్కౌంట్లు.. 2లక్షల వరకు ఇస్తున్న ఆటోమొబైల్ సంస్థలు



వాహన కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు డిస్కౌంట్లను తెరపైకి తీసుకొచ్చాయి. రూపాయి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో ఒకవైపు ధరలు పెంచుతున్న సంస్థలు..మరోవైపు పలు మాడళ్లపై భారీగా రాయితీలు ఇస్తున్నట్టు ప్రకటించాయి. ఖీఘిఎవఎశీశీని ుఘఉవతీ ఎష్ఘ్యిఖజూజూ శ్రీఅఅనివసఅఅ్ వశ్రీవస్త్రతీఘఎ ఐవఎవఎఎవతీ 14, 2025 / 01:23ూవీ ××ుకార్లపై డిస్కౌంట్లే.. డిస్కౌంట్లు.. రూ 2 లక్షల వరకు ఇస్తున్న ఆటోమొబైల్ సంస్థలున్యూఢిల్లీ, డిసెంబర్ 13: వాహన కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు డిస్కౌంట్లను తెరపైకి తీసుకొచ్చాయి. రూపాయి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో ఒకవైపు ధరలు పెంచుతున్న సంస్థలు..మరోవైపు పలు మాడళ్లపై భారీగా రాయితీలు ఇస్తున్నట్టు ప్రకటించాయి. ప్రతియేడాది డిసెంబర్ నెలలో రాయితీలు ప్రకటించే సంస్థలు, డీలర్లు ఈసారి కూడా భారీ స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చాయి. తమ వద్ద ఉన్న స్టాక్‌ను క్లియర్ చేసుకోవడానికి డిస్కౌంట్ల రూపంలో అందిస్తున్నాయి. నూతన సంవత్సరంలో నూతన కార్లను మాత్రమే కొనుగోలుదారులకు అందించాలనే ఉద్దేశంతో కొందరు డీలర్లు పాత కారును మాకు ఇచ్చివేయండి..కొత్త కారుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకండని ప్రకటనలు కూడా విడుదల చేశాయి.ూాఎజవతీఅంవఎవత్‌దేశీయ, అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజాలు ఈసారి ఒక అడుగుముందుకేసి తమ వాహనాలపై రూ.2.4 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించనున్నట్టు ప్రకటించాయి. వీటిలో కార్ల తయారీలో అగ్రగామి సంస్థలైన మారుతి సుజుకీ, టాటా మోటర్స్, హోండా, హ్యుందాయ్‌లు పలు మాడళ్లపై డిస్కౌంట్ ఇస్తున్నాయి. ఆర్థిక ప్రయోజనాలలో క్యాష్ డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ ఆఫర్లు, బీమా, విడిభాగాలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నాయి. అత్యధికంగా రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల లోపు ధర కలిగిన మాడళ్లపై అధికంగా డిస్కౌంట్లు ఇస్తున్నాయి కంపెనీలు.

# జీసీసీ లీజింగ్‌లో హైదరాబాద్ హవా

## దేశీయంగా 17 శాతం వాటా .. శావిల్స్ ఇండియా నివేదిక



హైదరాబాద్ : దేశీయంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ) లీజింగ్‌కి సంబంధించి హైదరాబాద్ అత్యంత వేగంగా ఎదుగుతోంది. 2020%-%24 మధ్య కాలంలో 18.6 మిలియన్ చ.అ. ఆఫీస్ స్పేస్‌తో దేశం మొత్తం మీద 17 శాతం వాటా దక్కించుకుంది. బెంగళూరు తర్వాత రెండో స్థానంలో నిల్చింది. జీసీసీలపై శావిల్స్ ఇండియా రూపొందించిన తాజా నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం దేశవ్యాప్తంగా 112 మిలియన్ చ.అ. జీసీసీల లీజింగ్‌లో టెక్ సిటీల త్రయం (బెంగళూరు, హైదరాబాద్, పుణె) 70 శాతం వాటా దక్కించుకుంది. ప్రతిభావంతుల లభ్యత, నాణ్యమైన మౌలిక సదుపాయాలు, అట్రిషన్ రేటు (ఉద్యోగుల వలస) తక్కువగా ఉండటం మొదలైనవి హైదరాబాద్‌కి సానుకూలాంశాలుగా ఉంటున్నాయి. నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలు.. 2020%-%24 మధ్య కాలంలో మొత్తం కమర్షియల్ ఆఫీస్ స్పేస్ లీజింగ్ 262 మిలియన్ చ.అ.లుగా ఉండగా, అందులో జీసీసీ లీజింగ్ వాటా 112 మిలియన్ చ.అ.తో 43 శాతంగా నమోదైంది. హెల్త్‌కేర్, ఫార్మా జీసీసీల విషయంలో బెంగళూరు, పుణెలతో పాటు హైదరాబాద్ అగ్రగామిగా ఉంది. జీనోమ్ వేలీలాంటి వ్యవస్థలు ఇందుకు దన్నుగా నిలుస్తున్నాయి. బీఎఫ్ఎస్ఐ, ఇంజినీరింగ్ రంగాల జీసీసీలకు కూడా నగరం కేంద్రంగా నిలుస్తోంది. దేశీయంగా ప్రస్తుతం 1,800 జీసీసీలు ఉండగా, 19 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 2030 నాటికి ఈ సంఖ్య 2,200 జీసీసీలు, 28 లక్షల మంది ఉద్యోగులకు చేరనుంది. సాఫ్ట్‌వేర్, ఐటీ సర్వీసులు, బీఎఫ్ఎస్ఐ, ఇంజినీరింగ్%-%తయారీ, ఫార్మా, రిటైల్, కన్జూమర్ సర్వీసుల ఆధిపత్యం కొనసాగనుంది. సంప్రదాయ ఐటీ సర్వీసుల ఉద్యోగాలతో పోలిస్తే జీసీసీల్లో జీతభత్యాలు 12%-%20 శాతం అధికంగా ఉంటున్నాయి. ఏఐ/ఎంఎల్, డేటా ఇంజినీరింగ్, సైబర్‌సెక్యూరిటీ, ఇంటెలిజెంట్ ఆటోమేషన్, క్లౌడ్ ప్లాట్‌ఫామ్స్‌లాంటి అధునాతన అంశాలకు ప్రాధాన్యత ఉంటోంది. రాబోయే రోజుల్లో 2030 నాటికి జీసీసీల లీజింగ్ ఏటా 30 మిలియన్ చ.అ. మేర పెరగనుంది. 2025%-%30 మధ్య కాలంలో భవిష్యత్తులో దేశీయంగా ఏర్పాటయ్యే జీసీసీల్లో ఆటోమోటివ్, లైఫ్ సైన్సెస్, సెమీకండక్టర్ కేంద్రాల వాటా 30 శాతంగా ఉంటుంది. అంతర్జాతీయంగా 100 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఆదాయాలు ఉండే జీసీసీ సెగ్మెంట్ కంపెనీలకు వృద్ధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. నిపుణుల లభ్యత, తక్కువ నిర్వహణ వ్యయాలు, పాలసీ సంస్కరణలు, కొత్త ఆవిష్కరణలు మొదలైనవి భారత్‌ను అగ్రగామి జీసీసీ హబ్‌గా నిలుపుతాయి.


